జిల్లా కలెక్టర్‌కు ఉత్తమ ఎన్నికల అధికారి అవార్డు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు స్వీకరించిన విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పూర్తైన ఏర్పాట్లు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం జరగబోయే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ పరిశీలించారు. శనివారం పరేడ్ మైదానాన్ని సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాట్లను సునిశితంగా పరిశీలించారు. ప్రధాన వేదిక, ఓపెన్ టాప్ అలంకరణ, వీఐపీల సీటింగ్, సామాన్య పౌరులు వేచి ఉండేందుకు అనుగుణంగా గ్యాలరీల ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న శకటాల తాజా పరిస్థితిని సమీక్షించిన ఆయన సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్టాళ్లు, వివిధ పరికరాలు, పత్రాల అందజేతకు సంబంధించిన స్టాళ్లను చూసిన ఆయన అక్కడ ఎలాంటి ఇబ్బందీ లేకుండా పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. మెయిన్ స్టేజీ వద్ద జరుగుతున్న అలంకరణ పనులను, వీఐపీ, మీడియా, సామాన్య పౌరులు కూర్చునే సీటింగ్

ఏర్పాట్లను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, అవార్డుల బహుకరణ తదితర కార్యకలాపాలకు సంబంధించిన ఇన్చార్జి అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రదర్శన

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో తొమ్మిది శకటాలను ఏర్పాటు చేస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ విశాఖపై జీవీఎంసీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యాశాఖ, ఎస్ఎస్ఏ, దీపం-2 పథకంపై సివిల్ సప్లైస్, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంపై వైద్యారోగ్య శాఖ, పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ, మహిళా సాధికారతను తెలియజేస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పీఎం సూర్యఘర్ విశిష్టతను తెలియజేస్తూ ఈపీడీసీఎల్, ప్రగతికి 10 సూత్రాల స్వర్ణాంధ్ర సాకారం అనే అంశంపై గృహ నిర్మాణ శాఖ శకటాలను ప్రదర్శించేందుకు సన్నద్ధమవుతున్నాయి. వివిధ రకాల ఉత్పత్తులను, కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ, పశుసంవర్ధక, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, మత్స్యశాఖ, ఐసీడీఎస్, డ్వామా, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు వివిధ పరికరాలు, పత్రాల కూడా పేదలకు అందజేయనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లు సాగుతున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అరగంట పాటు వివిధ పాఠశాలల విద్యార్థుల చేత ఎనిమిది రకాల దేశభక్తి గీతాలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించేందుకు యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తోంది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవేర్ గ్రూప్ సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - అనందపురం : మండలంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లంకి సహకారంతో మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవేర్ గ్రూప్ నుంచి వివిధ సామాగ్రిని ఉచితంగా అందజేశారు. టిఆర్ఎస్ నిధులు వివిధ సహాయ కార్యక్రమాలకు అందిం చడంలో ఈ అత్యాధునిక మెడికల్ కిట్లను మండల పిహెచ్సికి అందించి నట్లు తెలిపారు. వీటిలో 2 పేషెంట్ వెయిటింగ్ చైర్స్, 1 ఇంజక్షన్ ట్రాలీ, 2 ఆధునిక బిపి ఆపరేటర్స్,1 పేషెంట్ టేబుల్, వీటిని వెల్లంకి స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ వరున్, ఇరువురు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గంగు నాయుడు, అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తువులు అందించడంపై డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహనాజ్ సాదియా సిబ్బంది, నాయకులు కోరాడ అచ్యుత రాంబాబు పాల్గొన్నారు.

తగరపువలసలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర - తగరపువలస : తగరపువలస సిపిఐ ఆఫీసులో కార్యకర్తల సమావేశంలో భీమిలి ఏరియా సిపిఐ కార్యదర్శి కానూరు రాంబాబు సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు ఇరువురు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భీమిలి ఏరియాలో ఎమ్మెల్యే గారు గంటా శ్రీనివాసరావు తగరపువలస ప్రాంతంలో సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. రైతు బజారు విషయంలో నత్తనడక నడుస్తున్నట్టు ఉన్న సమస్యను సత్వరమే పరిష్కరించి తగరపువలస మెయిన్ రోడ్డు రద్దీని నిర్మూలన చేయాలని కోరారు. చంద్రబాబు నాయుడు అమరావతిలో పనులు పరిగెత్తిస్తూ ఉన్నారు అతన్ని ఆదర్శంగా తీసుకొని గంటా శ్రీనివాసరావు ఇక్కడ భీమిలి ఏరియాలోని దీర్ఘకాలికంగా ఉన్నటువంటి పనులన్నీ కూడా త్వరిగతిన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి సంబంధిత నియోజకవర్గం అభివృద్ధి పనులు నియోజవర్గం ప్రజలకు అందించవలసిందిగా భారత కమ్యూనిస్టు పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలియజేసారు.

ఏకలవ్య కాలనీలో ఉత్సాహంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్

విశాలాంధ్ర - పెందుర్తి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బిజెపి నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ పెందుర్తి చిన ముషిడి వాడ మండలం 97వ వార్డు ఏకలవ్య కోలనీలో బిజెపినేత, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు,(చినముషీడివాడ మండలం)95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్ అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమానికి అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ జిల్లా సెక్రటరీ పురిజాల బాలసుబ్రమణ్యం పాల్గొని సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం ద్వారా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంనకు చేసిన సేవలు, నిబద్ధతను తెలియ జేశారు. అంతేకాకుండా రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న శుభతరుణాన వాడ వాడలా అన్ని బూతులలో ఈ సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని భారతం రాజ్యాంగంలో ఉన్న అన్ని అంశాలు ప్రజలకు తెలియజేయాలని శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం విషయంలోను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విషయంలోను బిజెపి పైన చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచన చేశారు. అనంతరం కోలనీ వాసులతో కార్పొరేటర్ ముమ్మన దేముడు, చిక్కాల సతీష్, బిజెపి కార్యకర్తలు సహ పంక్తి భోజనం చేసారు,కార్యక్రమంలో బీజేవైఎం పెందుర్తి నియోజక వర్గం కన్వీనర్ శ్రీకాంత్,బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్, ప్రసాద్, వెంకటేష్, కంచిబోయిన వెంకట సంతోష్, కొత్తపల్లి అప్పలరాజు, కె.మాధవి, ఎం.ఎ.మురళీధర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల పదోన్నతుల సమస్యలు పరిష్కరించాలి

పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్‌కు అసోసియేషన్ నేతలు వినతి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాష్ట్రవ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఈ భాగంలో ఉన్న ఉద్యోగులకు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పదోన్నతులు కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు సారధ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ కు, ఇటీవల రాష్ట్ర పట్టణ పరిపాలక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్ కు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ విద్యుల్లతకు వినతిపత్రం అందజేశారు. వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలకు టిపిబిఓలుగా పదోన్నతి కల్పించాలని, టీపీవో లకు అసిస్టెంట్ డైరెక్టర్లుగా, అసిస్టెంట్ డైరెక్టర్లను డిప్యూటీ డైరెక్టర్‌గా వదోన్నతి కల్పించాలని ఈ సందర్భంగా మంత్రిని కోరినట్లు వెంకటేశ్వర రావు తెలిపారు. మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి వెంటనే ఫైల్ సిద్ధం చేయాలని డైరెక్టర్ ను ఆదేశించారన్నారు. ముఖ్య కార్యదర్శి కూడా సానుకూలంగా స్పందించి రాష్ట్ర అభివృద్ధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది కృషి ఎనలేనిదని అభినందించారు. రాష్ట్రంలో పట్టణ ప్రణాళిక విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు సిబ్బంది అంకితభావంతో పని చయాలని ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ టౌన్ ప్లానింగ్ అధికారులను కోరారు. మంత్రిని, ముఖ్య కార్యదర్శిని, డైరెక్టర్ ను కలిసిన వారిలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు హరి దాసు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు జయరాం, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకట రావు, పి నాయుడు, వెంకటరమణ, రఘునాథ్ రావు, వినయ్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం



విశాలాంధ్ర - భీమిలి : భీమిలి ఎస్వి ఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో నేడు జాతీయ ఓటర్ దినో త్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను ఎన్నికల యొక్క ఆవశ్యకతను వివరించి అర్హులైన అందరూ ఓటు హక్కు వినియోగించు కొని దేశ పురోగతిలో పాలువంచు కోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ పొలిటికల్ సైన్స్ శ్రీమతి కే పార్వతీదేవి గారు అందరి చేత ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ డి.ప్రవీణ, డాక్టర్ అప్పలనాయుడు ఎస్ శ్రీను ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ బి.ప్రసాద్ రావు, ఇంటర్ షిప్ కోఆరినేటర్ వై.శ్రీనివాసరావు, అధ్యాపకులు, భోదనేతర సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు కేటాయించినందుకు ధన్యవాదములు

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : సెయిల్ ఇండిపెండెంట్ డైరక్టర్ కాశి విశ్వనాథ రాజు ని కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటించి నందుకు ధన్యవాదములు తెలిపారు. శాశ్వత పరిష్కారంగా విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని కోరారు. ఉక్కు ఉద్యోగులకు రావలసిన జీతం బకాయిలు 250% జీతాలు మేనేజ్మెంట్ నుంచి త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో గుర్తింపు యూనియన్ అధ్యక్షులు మరియు పోరాట కమిటీ కన్వీనర్ కె. ఎస్. ఎన్ రావు కార్యదర్శులు గజపతి వర్మ , ఇందల శివ తదితరులు పాల్గొన్నారు.

మాంసం, మద్యం దుకాణాలు తెరిస్తే కేసులు నమోదు చేస్తాం

విశాలాంధ్ర - ఆనందపురం : జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆనందపురం మండలంలో జంతువద మాంస విక్రయాలుపై నిషేధం ఉన్నందున మటన్, చికెన్, చేపలు, మొదలైన మాంసాహారపు దుకాణాలు, వైన్ షాపులు యజమానులందరూ వ్యాపారాలు మూసి వేయాలని, ఎవరైనా సరే అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వాసు నాయుడు తెలిపారు.

కేజీహెచ్‌లో వెల్నెస్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : కేజీహెచ్ లో గైనిక్ వార్డ్ వద్ద వెల్నెస్ క్లినిక్ సెంటర్ ను వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా జబ్బులు లేని ఆరోగ్య కరమైన జీవనానికి పాటించాల్సిన పరిశుభ్రత, అలవాట్లపై అదేవిధంగా క్యాన్సర్ నివారణ జీవనశైలి వంటి పలు సూచనలు సలహాలు, క్లినిక్ విభాగానికి సంబంధించిన అంశాలతో వెల్ నెస్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి మెడికల్ కళాశాల వున్న చోట ఏర్పాటు చేసిన వెల్ నెస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని, గైనిక్, మెడిసిన్ పీడియాట్రిక్, న్యూట్రిసియన్ వంటి వాటిపై అవగాహన కల్పించడం తోపాటు మానసిక శారీరక పట్టుత్వంపై అవగాహన కల్పించడానికి, పలు టెస్టు చేయడానికి సెంటర్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సామాజిక వైద్య విభాగంలో బుధవారం, సోమవారం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెంట్ డాక్టర్ పి.శివానంద, ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, డిప్యూటీ సూపరెంటెంట్లు రాధాకృష్ణ, డాక్టర్ వాసవిలత, డాక్టర్ సంధ్య వివిధ విభాగాల అధిపతులు, డాక్టర్లు, కేజీహెచ్ నర్సింగ్ సిబ్బంది, స్థానిక కార్పొరేట్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 7 నెలలు గడిచినా నేటికీ తమ హామీలు నెరవేర్చడంలో విఫలమైందని విశాఖ డీసీసీ అధ్యక్షుడు అద్దాల వెంకట వర్మరాజు అన్నారు. రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయలేదు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తీసుకురావాలనే ధ్యాస లేదు, వెనుక బడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ అందించాలన్న ఆలోచన లేదు, కడప స్టీల్ ప్యాక్టరీ కట్టలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది లేదు. ప్రజా క్షేమాన్ని గాలికొదిలేసి ప్రజలను ఏమారుస్తున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి తరవున టిడిపి ప్రభుత్వానికి తమ కర్తవ్యాన్ని గుర్తుచేసేవిధంగా, టీడీపీ ప్రభుత్వం అమలుచేస్తానని చెప్పిన "సూపర్ సిక్స్" అమలుచేయమని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం విశాఖ మున్సిపల్ ఆఫీసు ఎదురుగా మహాత్మ గాంధీ విగ్రహం వద్ద "థాలీ బజావో" పేరిట నిరసన కార్యక్రమం డీసీసీ అధ్యక్షుడు అద్దాల వెంకట వర్మరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, సవరావిల్లి రామకృష్ణ, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త కేవీ సూర్యనారాయణ, రజనీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణికంత, సతీష్, సీనియర్ నాయకులు కస్తూరి వెంకటరావు, సబ్బవరపు శ్రీధర్, సేవాదళ్ నాయకులు చెన్న అప్పారావు, భాషా, వద్మిని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనది

జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఓటు ప్రాముఖ్యతను ప్రతీ ఓటరు గుర్తించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర యూనివర్సిటీ వైవి ఎస్ మూర్తి ఆడిటోరియంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆంధ్ర విశ్వ విద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందన్నారు. ప్రతి పౌరుడు ఓటర్ గా నమోదవ్వడంతో పాటు తమ చుట్టు ప్రక్కల వారిని కుడా ఓటర్ గా నమోదు చేసుకొనేలా భాద్యత వహించి దేశానికి మంచి భవిష్యత్ ఉండేలా సేవ చేయాలన్నారు. పౌరులకు ఉండే ఓటు అనే ఆయుధం ద్వారా సువరిపాలనను అందించే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టర్ ప్రొఫెసర్ ఎన్ కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు దేశ అభివృద్ధి కోసం విధిగా ఓటు హక్కు వినియోగించుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారితో ప్రొఫెసర్ కిషోర్ బాబు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ముందుగా వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు, అధికార్లు సిఎంఆర్ సెంట్రల్ నుండి వై వి ఎస్ మూర్తి ఆడిటోరియం వరకు ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భవాని శంకర్, ఆర్డీఓ కే సంగీత్ మధుర్, ఎస్డీసీ లు ఎస్ మధుసూదన్ బాబు, జె సీతారామారావు, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

పురుగులు మందు తాగి తల్లి, కూతురు మృతి

విశాలాంధ్ర - తగరపువలస : భార్యాభర్తల గొడవతో మనస్థాపం చెంది ఇద్దరు కుమార్తెలతో కలిసి ఓ వివాహత పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో తల్లి మహంతి. మాధవి(25), కుమార్తె రితిక్ష(02) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే... శ్రీకాకుళం జిల్లా శ్రీమన్నారాయణ పురం ప్రాంతానికి చెందిన మహంతి. రామకృష్ణ (32) దివిస్ లేబరేటరీస్లో ఉద్యోగం చేస్తున్నాడు. కొన్ని నెలల క్రితం మాధవితో వివాహం జరిగి ఇద్దరు కుమార్తెలు ఇషిత(5), రితిక్ష(2)లతో తగరపువలసలో గొల్లవీధి ఆదర్శనగర్ లో అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీ శుక్రవారం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి గొడవలు జరిగాయి. అనంతరం రామకృష్ణ ప్రైవేట్ పరిశ్రమలో విధులు నిర్వర్తించేందుకు మధ్యాహ్నం సమయంలో వెళ్ళాడు. రాత్రి 9 గంటల సమయంలో రామకృష్ణకు ఇరుగుపొరుగు వారు ఫోన్ చేసి భార్య పిల్లలు ఎన్నారై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దీంతో ఎన్నారై ఆస్పత్రికి వెళ్ళగా భార్య చిన్న కుమార్తె పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ భార్య మాధవి, చిన్న కుమార్తె రితిక్ష మృతి చెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ బి. సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శ్ విద్యార్థుల ఓటర్స్ డే అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో శనివారం ఓటర్స్ డే సందర్భంగా అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ అవగాహన ర్యాలీలో ఆదర్శ్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొని, ప్రజాస్వామ్యంలో ఓటర్ యొక్క బాధ్యత, ఓటు యొక్క ప్రాధాన్యత గురించి, వ్యవస్థలో మార్పులు తీసుకురావడం, ప్రజాస్వామ్యాన్ని నడిపించడం వంటి అంశాలను ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ర్యాలీ అనంతరం గవర్నమెంట్ హై స్కూల్ లో జరిగిన ఓటర్స్ అవగాహన సదస్సులో విద్యార్థులను ఉద్దేశిస్తూ కరస్పాండెంట్ టి.థియోఫిలస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని, ప్రతి సంవత్సరం 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఓటర్ గా ఆదర్శ్ లో నమోదు చేస్తున్నామని చెప్పారు. ఓటర్స్ డే ప్రోగ్రాంలో నియోజకవర్గ స్థాయిలో ఎస్సే రైటింగ్ లో ఆదర్శ విద్యార్థులు వర్షితకు మొదటి ప్రైజ్ రాగా, నిఖిల రెండవ ప్లేస్, హెంలికిత థర్డ్ ప్లేస్ లో నిలిచారని ప్రిన్సిపల్ తెలిపారు. అలాగే వక్తృత్వ పోటీలలో రోజ్లిన్ రెండవ ప్లేస్ లో నిలవగా పెందుర్తి తహాసిల్దార్ ఆనంద్ కుమార్ మెమోంటోస్ సర్టిఫికెట్స్ అందజేశారు. ర్యాలీలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు మంజుల, సంధ్యారాణి, రాజు, రవి బాబు, లక్ష్మము, రమ్య, శైలజ కుమారి, అమ్మాజీ, పరిమల, భవని, శాంతి, కామేశ్వరి, నవ్య, పద్మ పాల్గొన్నారు.

16 ఉత్తమ లక్షణాల పరిపూర్ణుడు శ్రీరామచంద్రుడు

ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వరరావు

విశాలాంధ్ర - మధురవాడ : మానవ మనుగడకు అవసరమైన 16 ముఖ్య లక్షణాల పరిపూర్ణుడైన శ్రీరామచంద్రుని జీవన గమనమే వాల్మీకి విరచిత రామాయణ సారమని, సర్వకాల సర్వావస్థలందు మానవాళికి ఆచరణీయమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త 'ప్రవచన చక్రవర్తి' బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వరరావు ప్రవచించారు. 42 రోజుల సంపూర్ణ శ్రీరామాయణ ప్రవచనములు న కొమ్మాదిలోని గాయత్రీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో భక్తజన రంజకంగాప్రారంభమైయ్యాయి మొదటి రోజు ప్రవచనములో శ్రీ రామాయణము యొక్క వైభవము, వాల్మీకి మహర్షి యొక్క గొప్పతనము, నారదుడు వాల్మీకి మహర్షికి చెప్పిన సంక్షేప రామాయణము శ్రీ రామాయణ ఆవిర్భావ ఘట్టములను గూర్చి చాగంటి వారు ప్రవచించారు. శ్రీ రామాయణం మనిషిని సంస్కారవంతముగా తీర్చిదిద్దుతుంది అని, మానవ జీవితంలోని మౌలిక విలువలు, నీతి నియమములు మనందరికీ నేర్పించడానికి రామాయణం కన్నా గొప్ప కావ్యం లేదని చాగంటి వారు తెలియజేసారు. శ్రీ రాముని నడవడియే ధర్మమని, మనుష్యునిగా నడయాడిన శ్రీ రాముడు తన జీవితములో గురువు యొక్క వైభవమును తెలియజేస్తుంది అని వివరించారు. తాను చదువుకుని, ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన విశాఖపట్నం నగరములో మూడవమారు సంపూర్ణ శ్రీ రామాయణ ప్రవచనం చేయటం శ్రీ రామానుగ్రహమని శ్రీ కోటేశ్వర రావు గారు తమ సంతోషమును వ్యక్తం చేసారు. కార్యక్రమంలో గాయత్రీ విద్యాపరిషత్ సెక్రటరీ ప్రొఫెసర్ సోమరాజు, కార్యక్రమ నిర్వాహకులు మరియు అష్టలక్ష్మి దేవాలయ ధర్మకర్తలు శ్రీ అన్నంరాజు సత్యనారాయణమూర్తి దంపతులు, భీమిలి ఎంఎల్ఏ గంటా శ్రీనివాస రావు, పుర ప్రముఖులు, అనేక మంది భక్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయాల నుంచి తప్పుకుంటే పాప ప్రక్షాళన అయిపోతుందా

విజయసాయిరెడ్డిపై ఎమ్మెల్యే గంటా ఫైర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రాజకీయాల నుంచి తప్పుకున్నంత మాత్రాన విజయ సాయిరెడ్డి చేసిన పాపాలు ప్రక్షాళన అయినట్టు కాదని, ఆయన సాగించిన విధ్వంసాలతో నష్టపోయిన వారికి సమాధానం చెప్పాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ కాకినాడ పోర్టు మాదిరిగా దసపల్లా భూములు సహా విశాఖ భూ దందాలపై ఫిర్యాదులు వస్తే సాయిరెడ్డి పై చట్టబద్ధమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో విశాఖ ఇంచార్జ్ గా ఉన్న విజయసాయిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, వారి కంపెనీల పేరు మీద భీమిలి నియోజకవర్గంలో 2 లక్షల గజాల భూములను కొట్టేశారన్నారు. నరసింహస్వామి కొలువై ఉన్న తర్లువాడ కొండను కుమార్తె విద్యాసంస్థ కోసం హస్తగతం చేసుకోవాలని ప్రయత్నించడం సాయిరెడ్డి భూ దాహానికి పరాకాష్టగా అభివర్ణించారు. శుక్రవారం వస్తే ఎవరి కట్టడాన్ని కూల్చేస్తారో, ఎవరి భూముల్లో పాగా వేస్తారో తెలీక విశాఖ ప్రజలు బిక్కు బిక్కుమంటూ ఉండేవారన్నారు. గీతం కాలేజీ గోడ, భవనాలు, తన అల్లుడు ఫార్మ్ హౌస్, పల్లా శ్రీనివాస్, పీలా గోవింద సత్యన్నారాయణ భవనాలు, సిరిపురంలోని హర్ష వర్ధన్ ప్రసాద్ రెస్టారెంట్ అకారణంగా కూల్చివేశారని తెలిపారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దసపల్లా, రేడియంట్, ఎన్.సి.సి., రామానాయుడు స్టూడియో భూములు, రాడిసన్ రిసార్ట్స్ లలో జోక్యం చేసుకుని, వాటి యజమానులను గుప్పిట్లో పెట్టుకుని లబ్ధి పొందారని ఆరోపించారు. జగన్‌కు నీడ లాంటి విజయ సాయిరెడ్డి పార్టీకి రాజీనామా చేశారంటే వైసీపీ ఎలాంటి దుస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని గంటా శ్రీనివాసరావు చెప్పారు. మాజీ మంత్రులు మోపిదేవి వెంకటరమణ, బాలినేని శ్రీనివాసరెడ్డి, అవంతి శ్రీనివాస్ లాంటి అనేకమంది వైసీపీని వదిలి బయటకు వస్తున్నారని, తొందర్లో ఇంకా అనేకమంది రాజీనామాలు చేయబోతున్నారని తెలిపారు. 151 ఎమ్మెల్యే, 22 ఎంపీ సీట్లు గెలుచుకున్న వైసీపీ అథం పాతాళానికి పడిపోవడానికి కర్త, కర్మ, క్రియ జగన్మోహన్ రెడ్డేనన్నారు. చంద్రబాబు కుటుంబంతో విభేదాలు లేవని, పవన్ కల్యాణ్ తో చిరకాల స్నేహం ఉందని ట్వీట్ లో పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు.

వైసీపీలో జగన్ ఒక్కరే మిగులుతారు...

తాను ముందు నుంచి చెబుతున్నట్టు వైసీపీ మునిగిపోయిన నావ అని, అందులో చివరికి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే మిగులుతారని చెప్పారు. ఆంధ్రుల గుండె చప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కోసం మాట్లాడడానికి కార్మికులకు ఎయిర్ పోర్టులో కేవలం 2 నిముషాల సమయం ఇచ్చిన జగన్ కు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడే హక్కు లేదన్నారు. వైసీపీ హయంలో అట్టడుగుకు వెళ్లిపోయిన ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సక్సెస్ అయ్యారన్నారు. అయిదేళ్ల పాలనలో కుంటి సాకులు చెప్పి దావోస్ కు వెళ్లని వైసీపీ నాయకులు అభివృద్ధి పరంగా కూడా విఫలమయ్యారని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్న చంద్రబాబుపై విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. ఐటీ హబ్‌గా చేసే క్రమంలో టీసీఎస్, గూగుల్, హెచ్.సి.ఎల్. వంటి సంస్థలను విశాఖకు తీసుకువచ్చిన ఘనత లోకేష్‌కు దక్కుతుందన్నారు. జనసే న భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కూటమి నాయకులు గాదు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, కె.దామోదరరావు, త్రినాథ్, యర్ర రాజు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ ఇంఛార్జ్ కమిషనర్‌గా రామచంద్ర మోహన్ బాధ్యతలు స్వీకరణ!

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ ఇంఛార్జ్ కమిషనర్ గా కోదూరి. రామచంద్రమోహన్ బాధ్యతలు చేపట్టారు. వేద పండితుల ఆశీర్వచనం నడుమ ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానాల నుండి అర్చకులు, వేదపండితులు విచ్చేసి ప్రసాదం అందచేసి వేదాశీర్వచనం చేశారు. అనంతరం అదనపు కమిషనర్ చంద్రకుమార్, చీఫ్ ఇంజనీర్ జి.వి.ఆర్.శేఖర్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.గంగయ్య, స్థపతి పరమేశప్ప, లీగల్ ఆఫీసర్ సూర్యారావు, ఉపకమిషనర్లు హెచ్.జి. వెంకటేష్, మహేశ్వర రెడ్డి, ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల పర్యవేక్షకులు, ఉద్యోగినీ ఉద్యోగులు నూతన కమిషనర్ రామచంద్ర మోహన్‌ను అభినందనలతో ముంచెత్తారు.

ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం రేవిడి పంచాయతీకి చెందిన రెడ్డిక పేట లో గత కొద్ది నెలలుగా మురికి కాలువలను ఆక్రమించిన స్థానికులు అవి తొలగించకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లల్లో నుంచి వచ్చిన మురికి నీరు ఎటుపోక ఇబ్బంది అవడంతో స్థానిక మహిళలందరూ ఏకమై స్థానిక తాసిల్దార్ కే ఆనందరావుకు ఫిర్యాదు చేయగా, అతను స్వయంగా వచ్చి పరిశీలించి ఆక్రమించిన మురికి కాలువ స్థలాలను వెంటనే తొలగించమని గ్రామ రెవెన్యూ అధికారికి తెలియజేయడం జరిగినది. అయినప్పటికీ ఆక్రమణదారులు అడ్డుపడటంతో స్థానిక మహిళలందరూ ఏకమై మరల మండల అధికారులను, తాసిల్దారు వారిని కలవగా అతను, పోలీస్ వారి సహకారంతో జెసిబి తో ఆక్రమణలను తొలగించడం జరిగినది. మునుపటి కాలువ ఎలా ఉన్నదో ఆ విధంగానే కాలువ తీయించడం జరిగినది.అనంతరం పంచాయతీ అధికారులను వెంటనే పాత పద్ధతిలో కాలువ ఎలా ఉన్నదో ఆ విధంగానే శాశ్వత నిర్మాణం చేపట్టమని ఆదేశించడమైనది. ఆక్రమణలను తొలగించినందుకు గాను స్థానిక మహిళలందరూ తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజ మార్పునకు ఓటే ఆయుధం : గ్రామీణ ప్రాంత వైద్యులు

విశాలాంధ్ర - ఆనందపురం : నేటి సమాజంలో మార్పు రావాలన్న, అభివృద్ధి సాధించాలన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఎంపీ వైద్యులు తెలిపారు. మండలంలో వెల్లంకి పంచాయితి లో సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపంలో, ఆర్ఎంపీ జోనల్ సమావేశం ఏర్పాటుచేసి ఓటర్ల దినోత్సవం సందర్భంగా సమావేశంకి విచ్చేసిన విఆర్ఓ నిడిగట్టు. రామకృష్ణ, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల ఇంచార్జ్, విచ్చేసి సభ్యులలో ఓటు హక్కు విలువ ప్రాధాన్యత తెలియజేస్తూ, ప్రజలకు రాజ్యాంగం ఇచ్చే బలమైన ఆయుధమని ప్రతి ఒక్కరు ఓటు హక్కును ఉపయోగించుకుంటే అద్భుతమైన ప్రజాస్వామ్యాన్ని పొందగలమని, సమాజానికి మంచి జరిగేలా చూడొచ్చని, డబ్బుకి ఓటు వెయ్యరాదని, ఓటు మన జన్మ హక్కుగా భావించాలని జోషి కోరారు. స్థానిక విఆర్ఓ నిడిగట్టు రామకృష్ణ ఆర్ఎంపి వైద్యులతో ఓటు విలువలు తెలియ చేస్తూ, ప్రతి ఒక్కరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస రావు, కార్యదర్శి కేఎస్.రావు, కనకారావు రామకోటి, పోతిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బాలశంకరం రఘు, వినోద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వ పశువైద్య శిబిరాలు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : రైతులకు, పశువుల కాపరులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలు అందించి ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ గొల్లలపాలెం, కృష్ణాపురంలో పశువైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన గంటా నూకరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తరువాత రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు. అదేవిదంగా పశువుల కాపరులకు అనేక విధాలుగా సబ్సిడీ రుణాలు, ఉచిత వైద్య శిబిరాలు, మందులు, పశువుల కాళ్లకు నట్టలు వేయడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువుల కాపరులకు గంటా గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. డిప్యూటీ డైరెక్టర్ డా. ఎమ్. చంద్రశేఖర్ కాపరులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు జనరల్ చికిత్సలు, గర్భకోశ వ్యాదులకు, కోళ్లకు, మేకలు, గొర్రెలకు టీ కాలు, ఆవులు, గేదెలకు నట్టలు నివారణ మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ రోజు 32 జన రల్ కేసులు, 17 గర్భకోశ కేసులు, 56 గొర్రెలకు, 42 మేకలకు నట్టలు నివారణ చర్యలు టీ కాలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు, డా. బి. వెంకట రమణ, ఎల్ఎస్ఏ కె.శ్రీనివాసరావు, కె.వెంకటరావు, రోహిత్ కుమారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పంచకర్లను కలిసిన వెస్ట్ జోన్ ఏసీపీ

విశాలాంధ్ర - పెందుర్తి : జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబును శనివారం ఉదయం వెస్ట్ జోన్ ఏసీపీ పృథ్వి తేజ్ మర్యాదపూర్వకంగా కలిసారు. సుజాతనగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో పెందుర్తి సిఐ సతీష్ కుమార్ తో కలిసి పంచకర్ల రమేష్ బాబుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు చర్చించారు.

యాక్సిస్ నిఫ్టీ 500 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారత్‌లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ సంస్థ, నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్ఐని ట్రాక్ చేసే యాక్సిస్ నిఫ్టీ500 ముమెంటం 50 ఇండెక్స్ ఫండ్ పేరిట ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుంది. నిఫ్టీ500 ముమెంటం 50 టీఆర్ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుంది. మరింత సరళతరంగా, తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుంది. ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 ముమెంటం 50టీఆర్ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యం.

డీఆర్ హెచ్ పీ దాఖలు చేసిన డోర్ఫ్ కేటల్ కెమికల్స్

విశాలాంధ్ర- విశాఖపట్నం : ఆర్అండ్‌డి ఆవిష్కరణ-కేంద్రీకృత ప్రపంచ తయారీదారు మరియు హైడ్రోకార్బన్‌లు మరియు పారిశ్రామిక సరఫరా గొలుసులలో చమురు మరియు గ్యాస్, రిఫైనింగ్ మరియు పెట్రోకెమికల్స్ పరిశ్రమలు మరియు విభిన్నమైన అప్లికేషన్‌లు కలిగిన కస్టమర్‌లతో సహా ప్రత్యేక రసాయనాల సరఫరాదారు సంస్థ డోర్ఫ్-కేటల్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ("సెబీ")తో తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి) ను దాఖలు చేసింది. ఐపిఓలో ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్ల యొక్క తాజా సంచిక ఉంటుంది, ఒక్కొక్కటి రూ. 1500 క్రోర్స్ వరకు సమగ్రంగా ఉంటుంది మరియు ఫేస్ వాల్యూ యొక్క ఈక్విటీ షేర్లను విక్రయించడానికి ఆఫర్ రూ. 5 ప్రతి ఒక్కటి రూ. 3500 కోట్ల వరకు ఉంటుంది.

వెంకటాద్రి వాసునికి అష్టోత్తర సహస్రనామార్చన



విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వెంక టాద్రి పై శ్రీనివాసునికి శనివారం అష్టోత్తర సహస్ర నామార్చన వైభవంగా నిర్వహి ంచారు. ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామానుజా చార్యులు ఆధ్వర్యంలో పండితులు స్వామి వారికి ఉదయమే మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ, దీపోస్తవం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉచిత ప్రసాద వితరణ జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ప్రధాన అర్చకులు మహార్తి రామనుజాచార్యులు తెలిపారు. కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించారు.

నేడు హెూటల్ నోవెటాల్‌లో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్

విశాలాంధ్ర - విశాఖపట్నం : విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకున్న విద్యార్థుల కోసం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్టు నగరంలోని ఐవీవై ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ హెడ్ రామ్ కుమార్ బొంగరాల తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ హెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీచ్ రోడ్ లోని నోవాటెల్ హెూటల్‌లో అధివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2025 నిర్వహిస్తున్నామన్నారు. యూకే, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఐర్లాండ్, ఫ్రాన్స్ సహా మరిన్ని విదేశాలలో ఉన్నత విద్య అవకాశాలపై ఆయా దేశాల విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొని వివరిస్తారన్నారు. యూఎస్ఏ లోని డియాకిన్ యూనివర్సిటీ, లాట్రోబ్ యూనివర్సిటీ, నార్తర్న్ యూనివర్సిటీ, జార్జ్ మేషన్ యూనివర్సిటీ, జాన్ హెూప్కిన్స్ యూనివర్సిటీ సహా వందకు పైగా విశ్వ విద్యాలయాల ప్రతినిధులు హాజరు కాను న్నారన్నారు. రిజిస్ట్రేషన్లు ఉచితమని చెప్పారు. మరిన్ని వివరాల కోసం 90900 79393 ఫోన్ నెంబర్లు సంప్రదించాల్సిందిగా కోరారు.

విజయవంతంగా ఇండస్ట్రీ బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్‌పై సెషన్

కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ హెూస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రముఖులు మరియు భద్రతా నిపుణులు చురుకుగా పాల్గొన్నారు.

విశాలాంధ్ర - మల్కాపురం : ఫ్యాక్టరీల శాఖ విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ విశాఖపట్నం యూనిట్ సంయుక్తంగా తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనం లో శనివారం ఇండస్ట్రీ బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీసెస్‌పై సెషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. సభకు . శివశంకర్ రెడ్డి, జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్. మరియు వి సురేష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధ్యక్షత వహించారు. విశాఖపట్నం జిల్లాలోని ఎం ఏ హెచ్-ఏ కేటగిరీ పరిశ్రమల ప్రతినిధులతో పాటు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులు . ఎం జ్ఞానసుందరం వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్, ఎం శ్రీనివాస రాజు ఏవిపి కార్పొరేట్ (ఈ హెచ్ ఎస్), డి నాగరాజు - ఈ హెచ్ ఎస్ ఆర్. శ్రీనివాసరావు, హెడ్ -హెచ్ఆర్, తధితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సెషన్‌లో ప్రతినిధులు ఫ్యాక్టరిస్‌లో భద్రతా చర్యలను ప్రోత్సహించే విషయాలపై చర్చించారు: ఉత్తమ భద్రతా పద్ధతుల ఫ్యాక్టరీల శాఖ భాగస్వామ్యం: పరిశ్రమ అధికారులు వారి వినూత్న భద్రతా కార్యక్రమాలు, విజయవంతమైన కేస్ స్టడీస్ అందించారు. **అభివృద్ధి చెందుతున్న భద్రతా సవాళ్లపై చర్చ :** సమకాలీన భద్రతా సవాళ్లపై ఫలవంతమైన చర్చలో చురుకుగా పాల్గొన్నారు. రెగ్యులేటరీ అప్‌డేట్‌లు మరియు మార్గదర్శకాలు: ఫ్యాక్టరీల శాఖ అధికారులు తాజా నియంత్రణ అప్‌డేట్‌లు మరియు భద్రతా మార్గదర్శకాలపై వివరణలు అందించి సందేహాలను నివృత్తి చేసారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యజమాన్యం ఈ కార్యక్రమానికి కావలసిన సౌరకార్యాలని సమకూర్చి, ఫ్యాక్టరీల శాఖకు తమ పూర్తి సహాయాన్నిఅందించింది. ఈ సెషన్ విశాఖపట్నం పారిశ్రామిక రంగంలో పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి, మరియు ఉత్తమమైన భద్రతా సంస్కృతిని పెంపొందించ డానికి ఒక విలువైన వేదికగా పనిచేసింది. కర్మాగారాల శాఖ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మరియు భాగస్వామ్య పరిశ్రమలన్నింటికీ వారి చురుకైన ప్రమేయం మరియు మద్దతు తలిపినందుకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 70వ వార్డు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్ స్కూల్ నందు ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ముందుగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అత్యంత విలువైనది ఓటు మాత్రమే నని, సమాజం బాగుపడాలన్న, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్న సరైన నాయకుడుని ఎన్నుకోవాలని, అలా ఎన్నుకొనే ప్రక్రియలో ఓటు హక్కు వినియోగం అత్యంత ప్రధానమైనదని వివరించారు. కనుక ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన ఆ హక్కును 18 ఏళ్ళు నిండిన ప్రతీ భారతీయుడు ఓటును డబ్బులకు అమ్ముడైపోకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయుటకు గాను ఈ కార్యక్రమం నిర్వహించినట్టు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని 7, 8, 9 తరగతుల విద్యార్థులకు నమూనా ఎన్నికలు ప్రక్రియ నిర్వహించి సిపియల్, యస్ పి యల్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థి నాయకుడు గా 9వ తరగతి బి ఉదయ్ కుమార్, 7, 8, 9 తరగతి నాయకులు గా వరుసగా పి వేణుగోపాల్, యల్ శ్రీచరణ్, బి నవ్య లు గెలుపొందారు. ఈ కార్యక్రమం పాఠశాల సిబ్బంది యస్ శిరీష, బి సునీత మరియు సోషల్ స్టడీస్ మాస్టారు రవికిరణ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి రూ.50 వేల కోట్లు కేటాయించాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విశాఖ : ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రూ.50వేల కోట్లు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం (ఎవికె)లో శనివారం సిపిఎం విశాఖపట్నం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు' అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య మాట్లాడుతూ వనరులను దోచుకునే అభివృద్ధి తమకు వద్దని మానవా భివృద్ధి కోసం సిపిఎం ప్రత్యామ్నాయ విధానంతో పోరాడుతుందన్నారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్యంసపాలన జరిగిందని చంద్రబాబు చెబుతున్నది నిజమేనన్నారు. కూటమి పాలనలోనూ రాష్ట్రంలో మహా విధ్వంసం జరుగబోతుందని అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ పేరుతో ఉత్తరాంధ్రలో మౌలిక వసతులు కల్పించే పేరుతో ప్రజల అవసరం కోసం కాకుండా అటవీ, ఖనిజ, సముద్ర సంపదలను కార్పొరేట్లకు దోచి పెట్టే ప్రణాళిక సిద్ధమైందని విమర్శించారు. బాబు విజన్ 2047లో కొన్ని సమస్యలు ప్రస్తావన లేదని, అసలు మనుషుల శ్రమనే గుర్తించలేదన్నారు. వ్యాపారులకు ఎంత వేగంగా దగ్గరవ్వలనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఉందన్నారు. ప్రజల ఆదాయాలు పెంచి కొనుగోలు శక్తిని పెంచడం లేదని దేశ వ్యాప్తంగా పలు నివేదికలు చెప్పాయన్నారు. మానవాభివృద్ధి నివేదికలు చూస్తే దేశంలో నెంబర్ వన్ స్థానం లో కేరళలో ఉందని, గుజరాత్ ఎక్కడో 14వ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉందన్నారు. సంపదలు పెరుగుతున్నా ప్రజలకు చేరడం లేదన్నారు. గడచిన 35 ఏళ్ల సంస్కరణలు తీవ్రమైన అసమానతలు పెంచాయన్నారు. విశాఖ ప్రాంతాన్ని ఆర్థిక రాజధాని అని చెప్పిన బాబు దావోస్ ఐదురోజుల పర్యటనలో ఒక్క ఐటీ కంపెనీనైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర 52, తెలంగాణ 41 ఎంఓయూలు చేశాయన్నారు. చంద్రబాబు చెప్పి పి-4 విధానంతో సహజ వనరులైన గాలి, వెలుతురు, భూమి, నీరు, రైతుల పొలాలను తీసుకుని సోలార్ విద్యుత్ గ్రీస్ ఎనర్జీ తయారు చేసి ప్రజలనే అమ్మేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం పునాదిగా పరిశ్రమలు రావాలే తప్ప దాన్ని దెబ్బతీసి పరిశ్రమలు రావని, ఉపాధి లభించదన్నారు. ఈ సెమినార్ లో రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ ఎస్ ఈ యు నారాయణ రాజు నీటి ప్రాజెక్ట్ లపై వివరించగా ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ అజ శర్మ ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణం ప్రత్యామ్నాయ విధానం పై వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల సిపిఎం కార్యదర్శులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏలో ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - విశాఖ : జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించు కుని వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఉద్యోగులందరూ ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వా సంతో మన దేశ సంప్రదాయాలను, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల ప్రాభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ ఎం సీ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కమీషనర్ కె. రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన గణాంకాధికరి హరిప్రసాద్ పరిపాలనాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 60వ వార్డు గొల్లల పాలెం వాకర్స్ పార్క్ సమీపంలో పివీఎస్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు అవార్డు కార్పొరేటర్ డాక్టర్ వీవీ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే మెగా రక్తదాన శిబిరాని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు ఆదివారం గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని ప్రతి ఏడాది నిర్వహించే రక్తదాన శిబిరం లాగే ఈ ఏడాది కూడా నిర్వహించడం జరుగుతుందని దీనిలో సుమారుగా ఎనిమిది రక్తదాన సంస్థలు పాల్గొన్నయని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని రక్త దానం చేయడం ద్వారా పలువురికి ప్రాణదానం చేసిన వారు అవుతారని పిలుపునిచ్చారు.

ఘనంగా ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - సాగర్ నగర్ : జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోటిడిపి యూనిట్ భూత్ ఇన్చార్జి బోడేపూడి దొరబాబు ఆధ్వర్యంలో శనివారం సాగర్ నగర్ లో మెరిస్టల్ స్కూల్లో జాతీయ ఓదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని మరియు ఓటు మన హక్కని .మన బాధ్యతని. ఆయన తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రతినిధి శతపతి మంగాదేవి.టిడిపి సీనియర్ నాయకులు బాబురావు.దువ్వి పరమేశ్వరరావు మరియు బి.ఎల్ ఓ. లు పాల్గొన్నారు

రెడ్డిపల్లి హైస్కూల్లో ఎన్విడి సెలబ్రేషన్స్

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినో త్సవం పురస్కరించుకొని స్థానిక తాసిల్దార్ కి ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకోవాలని,అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ కూడా ఖచ్చితంగా ఓటు హక్కును పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కుని సద్వినియోగపరుచుకొని మంచి నాయకత్వాన్ని ఎన్నుకున్నట్లయితే మన దేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోండి దేశ అభివృద్ధికి తోడ్పడండి అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, స్థానిక పంచాయితీ అధికారులు మరియు సిబ్బంది, గ్రామ మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు కొరకు జీవీఎంసీ అధికారులను కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు

విశాలాంధ్ర - పెదగంట్యాద : 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి గారి ఆదేశాల మేరకు 75వ వార్డులో అవసరమైన పనులకు వెంటనే అవసరం ఆయిన నిధులు కేటాయించి విడుదల చేయాల్సిందిగా జీవీఎంసీ అధికారులు సిఈ శివ ప్రసాద్, ఎస్ఈ గోవింద రావు,ఈ ఈ అప్పారావు , విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి ఆధ్వర్యములో తెలుగుదేశం పార్టీ నాయకులు ములకలపల్లి పెంటయ్య, మొల్లి అప్పారావు, పులి సురేష్ రెడ్డి (బాబీ), దొమ్మేటి సోము నాయుడు ,కాకినాడ అప్పల రాజు తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన అధికారులకు ఈ సందర్భములో నాయకులు కృతజ్ఞతలు తెలియ చేశారు.